**గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకరరావు**

**క్రిమినల్ పిటిషన్ నంబర్లు.1257,2174,2193 మరియు 2439/2010**

**ఉమ్మడి ఉత్తర్వు:**

పిటిషనరులు సెక్షన్ 482 సి.ఆర్.పిసి. కింద దాఖలు చేసిన ఈ నాలుగు పిటిషన్లు సి.సి.యస్., డి.డి., హైదరాబాదులో నమోదు కాబడిన క్రైమ్ నెంబర్.203/2009లోని ప్రొసీడింగ్స్ ని ఇంకా పన్నెండో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు హైదరాబాదులో పైన పేర్కొనబడిన క్రైమ్ నెంబరు.203/2009లో, పిటిషనర్ ల వారీగా, ఏ1 నుండి ఏ4 కు వ్యతిరేకంగా పెండింగ్ లో

ఉన్న క్యాలెండరు కేసు నెంబరు. 22/2010 ఇంకా అదే క్యాలెండరు కేసు ప్రాధాన్య క్రమంలో ఏ1, ఏ2 దాఖలు చేసిన క్రిమినల్ పిటిషన్ నెంబరు. 2193/2010, ఏ3, ఏ4 దాఖలు చేసిన క్రిమినల్ పిటిషన్స్ నెంబర్లు 2439/2010, అదే విధంగా వరుసక్రమంలో ఏ1, ఏ2 దాఖలు చేసిన క్రిమినల్

పిటిషన్ నెంబరు.2174/2010 ఇంకా ఏ3, ఏ4 దాఖలు చేసిన నెంబరు. 1257/2010 కొట్టివేయాల్సిందిగా అభ్యర్ధిస్తున్నారు.

2. డిఫ్యాక్టో ఫిర్యాదుదారు /ఏ1 శ్రీనివాస్ గుండ్లూరి పైన పేర్కొనబడిన క్యాష్ వరుసక్రమంలో ఒకటో ప్రతివాది గాను మరియు ప్రభుత్వానికి సంబంధించి ప్రాతినిధ్యం వహించే పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ తరపున చూపబడ్డారు.

3. డిఫ్యాక్టో ఫిర్యాదుదారు – శ్రీనివాస్ గుండ్లూరి, ఎం/ఎస్ యస్.యస్.వి.జి ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సంక్షిప్తంగా 'ఎమ్/ఎస్ యస్.యస్.వి.జి') ఆరంభంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వాంగ్ ఛాంగ్ కై ప్రాతినిధ్యం వహించి ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ పవర్ కంస్ట్రక్షన్ కార్పోరేషన్ (సంక్షిప్తంగా 'ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ') పై సదరు వాంగ్ ఛాంగ్ కై ఏ 2 గాను,ఎమ్/ఎస్ వార్ధా పవర్ కంపెనీ లిమిటెడ్ (సంక్షిప్తంగా 'ఎమ్/ఎస్ వార్ధా') మేనేజర్ పి.సుబ్బారావు ఏ3 గాను ఇంకా శ్రీ కిషోర్, డైరెక్టర్ ఎమ్/ఎస్ వార్ధా ఏ4 గాను, లేర్నెడ్ పన్నెండో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు,హైదరాబాదులో ఒకప్రవేట్ కంప్లయింట్ దాఖలు చేశాడు. సదరు నిందితులు తనకు ప్రాణహాని ఉందంటూ భయాందోళనలకు

గురిచేసి తన వద్ద నుంచి రూ.20,12,54,785/-కు చెక్కు తీసుకున్నారని, ఆ విధంగా వాళ్లు నేరపరమైన కుట్ర, గృహ అక్రమ చొరబాటు, అక్రమ నిరోధం, బలవంతపు వసూలు, వంచన, బెదిరింపు వంటి నేర పూరితమైన భారత శిక్షాస్మృతిలోని శిక్షలు పడే సెక్షన్స్ 120 (బి), 452, 341, 386, 414, 504 మరియు 506 కింద చర్యలకు పాల్పడ్డారని ఆ ప్రైవేట్ కంప్లయింట్లో వివరించాడు. సదరు ప్రైవేట్ కంప్లయింట్ తేది.07-07-2009ను (యస్ ఆర్ నెంబరు.2890) లెర్నెడ్ మేజిస్ట్రేట్ సిఆర్.పిసి. 156(3) కింద 2009 జూలై 8న సి.సి.యస్., డిడి.,హైదరబాదుకు(డిస్ నెం.942/2009) కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు పైన పేర్కొన్న నేరాలకు గాను క్రైమ్ నెంబరు.203/2009 కింద 2009 జూలై 21న కేసు నమోదైనది. పోలీసులు దర్యాప్తు, జరిపి 2009 నవంబర్ 9న 'ఏ సాక్ష్యము లేదు' అన్న కారణం చూపుతూ తుది నివేదికను సమర్పించారు.

4. తుది నివేదిక ప్రకారం, పైన పేర్కొన్న శ్రీనివాస్ గుండ్లూరి కాక ఇంకా పధ్నాలుగు మంది సాక్షులను విచారించినట్టుగా తుది నివేదికలోని నిలువ వరుస నెంబరు.13లో చూపబడింది. సదరు రిపోర్టు తేది.09-11-2009ని కోర్టులో 2009

నవంబరు 10న సమర్పించినట్టుగా అదే రోజు ఫిర్యాదికి కూడా తెలియజేసినట్టు రిపోర్టులో పేర్కొన్నారు.లెర్న్డ మేజిస్ట్రేట్ దర్యాప్తు జరపాల్సిందిగా పోలీసులకి పంపిన ఫిర్యాదులోని విషయాలు ఇంకా ప్రాధాన్య క్రమంలో సాక్షుల వివరణాత్మక కేసు డైరీ రెండో భాగం మళ్లీ మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదు. పైన పేర్కొన్న తుది నివేదికలో తెలిపిన విషయాల సారాంశాన్ని వివరంగా పరిశీలిస్తే సరిపోతుంది.నివేదికలో తెలిపిన వివరాలివి. సదరు శ్రీనివాస్ గుండ్లూరి, మేనేజింగ్ డైరెక్టర్, ఎమ్/ఎస్ యస్.యస్.వి.జి. ఎఫ్.ఐ.ఆర్ గా నమోదైన తన ప్రైవేట్ కంప్లయింట్లో తెలియజేసిందేమంటే కార్యాలయం మెహిదీపట్నం అంబా గార్డెన్స్, నెంబర్ 12-2-460, శ్రీనివాస్ గుండ్లూరి కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తులో ఉంది.యస్.యస్.వి.జి. 2009 జూన్ 16న ఏ1 – ఎమ్/ఎస్ యస్.ఈపిసిఓ వద్ద నుండి ఛత్తీస్ గడ్ లో ఓ ప్రధానమైన పవర్ హౌస్ నిర్మాణం కోసం ‘సైట్ క్లియరింగ్ అండ్ గ్రేడింగ్’ కోసం వర్క్ ఆర్డర్ పొందినట్లు గాను, ఆ తర్వాత ఆ పని నిమిత్తం ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ వద్ద నుండి 2009 జూన్ 25న ముందస్తు చెల్లింపుగా రూ.20,97,46,480/- తీసుకున్నట్టు గాను, ఆ చెక్కు తీసుకున్నతర్వాత ఆ తీసుకున్న తర్వాత ఎమ్/ఎస్ యస్.యస్.వి.జి. పనులు చేపట్టడానికి యంత్ర

సముదాయాన్ని, అవసరమైన సామగ్రిని సమీకరించి పనులు మొదటి పెట్టింది.ఇంతేకాక నిపుణుల్ని, విశ్లేషకుల్ని కూడా గట్టి అంగ బలాన్ని కూడా ఏర్పాటు చేసుకుందని, ఈ విధమైన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతపనులు ఆరంభించడానికి ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ చత్తీస్ గడ్ లోని చంపా జిల్లాలో ప్లాట్ అప్పగింత కోసం నిరీక్షిస్తున్నట్టు గాను; ఈ క్రమంలో 2009 జులై 4న సాయంత్రం సుమారు 5.30 గంటల ప్రాంతంలో పైన పేర్కొన్న నిందితులు నలుగురూ పైన ఉదహరించిన శ్రీనివాస్ గుండ్లూరి కాంప్లెక్స్ లోని తన ఛాంబర్ లోకి మరణాయుధాలతో ప్రవేశించి తను కూర్చున్న కుర్చీలోని తన్ని నిర్బంధించి ఏ3 ఏ4 గట్టిగా పట్టుకోగా ఏ2 తన గొంతక పైన కత్తిపెట్టి చంపుతానని భయపెట్టి ఎమ్/ఎస్ ఈపిసిఓ పేరిట ఇచ్చేలా ఐడిబిఐ బ్యాంకులో పుచ్చుకునే విధంగా రూ.20,12,54,785/- చెక్కుని బలవంతంగా ఇచ్చేలా తనని భయ భ్రాంతులకు గురిచేసి తను ఇచ్చిన చెక్కు తీసుకుని వాళ్లు అక్కణ్ణించి పరారయ్యారు.ఆ తరువాత, వెంటనే తనకు ప్రాణహాని ఉందని బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులను అభ్యర్ధించాడు.

5. పైన పేర్కొన్న విధంగా నేరంగా నమోదు కాబడ్డ ప్రవేట్ కంప్లయింట్లోని సమాచారం ఆధారంగా సమర్పించిన తుది నివేదికలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ దర్యాప్తు కొనసాగించినట్టు మరియు శ్రీనివాస్ గుండ్లూరి నుంచి వివరణాత్మకమైన సాక్ష్యాధారాలు నమోదు చేసినట్లుగా తెలియ పరిచాడు.అందులో వివరాలిలాఉన్నాయి. 2009 ఏప్రిల్ మాసంలో తన కంపెనీ – ఎమ్/ఎస్ యస్.యస్.వి.జి. ఏ1– ఎమ్/ఎస్ యస్.ఈపిసిఓతో చంపా జిల్లాలోని జాంజ్ గిర్ కార్యాలయంలోని ఆ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజరైన ఏ2– వాంగ్ చాంగ్ కాయ్ తో చంపా జిల్లా ఛత్తీస్ ఘడ్ లోని జాంజ్ గిర్,అకల్తరా తాలూకా నరియారా గ్రామంలో ప్రధానమైన పవర్ హౌస్ నిర్మాణం కోసం 'సైట్ క్లియరింగ్ అండ్ గ్రేడింగ్' ప్రాజెక్టు పని కోసం సంప్రదింపులు జరిపాడు.మరియు ఏ2–వాంగ్ ఛాంగ్ కాయ్ కోరిక ప్రకారం తను 2009 మే 3న ఏ1–ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ పేరు మీద కొటేషన్ సమర్పించాడు, కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.42,92,19,800/– అది పనులు పూర్తిగా అయ్యే వరకు కొనసాగుతుంది.2009 జూన్ 16న తను సదరు ప్రధాన పవర్ హౌస్ నిర్మాణం కోసం 'సైట్ క్లియరింగ్ అండ్ గ్రేడింగ్ నిమిత్తం వర్క్ ఆర్డర్ స్వీకరించాడు. దానిపైన

ఏ1 పక్షాన ఏ2 సంతకం చేశాడు. ఏ-3 మేనేజర్, ఎమ్/ఎస్ వార్ధా, హైదరాబాద్ ద్వారా వర్క్ ఆర్డర్ లో ఇతను కూడా సంతకం చేశాడు.ఇదిలా ఉండగా 2009 జూన్ 25న తనకి ఎమ్/ఎస్ యస్.పిసిఓ వద్ద నుండి ఓ లేఖ వచ్చింది. అందులో అంగబలం, యంత్ర సముదాయం, సరంజామా వగైరాలన్నీ సమీకరించుకుని 2009 జూన్ 29 తేది మించకుండా పనులు మొదలు పెట్టాలని, లేని పక్షంలో వర్క్ ఆర్డర్ రద్దు చేయబడుతుందని, చెల్లించిన నగదు తిరిగివ్వాలని సూచించబడింది. రూ.20,97,46,840/- చెక్కు రూపంలో నెంబరు.664051 తేది.25-06-2009 ఎమ్/ఎస్ ఈపిసిఓ-ఏ1 పేరు మీద ఐసీఐసిఐ బ్యాంక్, కోబ్రా బ్రాంచ్, చత్తీస్ గడ్ బ్రాంచ్ పుచ్చుకునే విధంగా టిడియస్ మినహాయించుకుని చెక్కు ఇవ్వబడింది.దాంతో వెంటనే తను అంగ బలం, సరం జామా సమీకరించుకున్నానని, అందుకోసం తనకు పది కోట్ల రూపాయల వ్యయం అయ్యిందని అందువల్ల సదరు ప్రాజెక్టు పనులను చెప్పట్టేందుకు వర్క్ ఆర్డర్ లో నిర్దేశించిన విధంగా అవసరమైన భూమిని కేటాయించల్సిందిగా ఎమ్/ఎస్ ఎస్.ఈపిసిఓ-ఏ1 కు గుర్తు చేయసాగాడు. అయినా ఎమ్/ఎస్ ఎస్.ఈపిసిఓ భూమిని కేటాయించకపోవడంతో అతను ఏ1 ఎమ్/ఎస్ ఎస్.ఈపిసిఓకి మరియు

ఏ2 దాని డిప్యూటీ జనరల్ మేనేజర్ కి ఈ విషయం గురించి లేఖ కూడా రాశాడు.ఇదిలా ఉండగా, 2009 జూలై 4న సాయంత్రం సుమారు 5:30 గంటల ప్రాంతంలో, నేరారోపణ చేయబడిన సంఘటన జరిగిందని అతను ఆసిఫ్ నగర్ పోలీసు స్టేషనులో ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసుకి లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించాడు కానీ సంబంధిత నగదు రూ.30 లక్షల కన్నా అధికంగా ఉండడంతో అది తమ పరిధిలోకి రాదని సి.సి.యస్ పోలీసుల్ని కలవాల్సిందిగా సూచించాడు.అదే రోజు అతను తన చెక్కును బ్యాంకులో జమ చేయవద్దని ఎమ్/ఎస్ యస్ఈపిసిఒ-ఏ1 కి సూచిస్తూ లేఖ రాయడమే కాకుండా నగదును ఎవరూ విత్ డ్రా చేయకుండా చూడాలని ఐడిబిఐ బ్యాంక్ మేనేజరుకి కూడా 2009 జూలై 10న లేఖ రాశాడు.అంతే కాదు, తనకు జరిగిన భారీ నష్టాన్ని భర్తీ చేయాల్సింది గాను లేకపోతే అతని పైన కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని లేఖ రాశాడు.

6. పోలీసులు విచారణ జరిపి సమర్పించిన తుది నివేదిక ఇంకా చెబుతున్నదేమిటంటే పైన తెలియపర్చిన విధంగా శ్రీనివాస్ గుండ్లూరి నుండి వాంగ్మూలం తీసుకున్న తర్వాత 2009 జూలై 22న అతని కార్యాలయానికి వెళ్లి

సందర్శకుల పేర్లు నమోదు చూసే బుక్ ని పరిశీలించారు.అందులో సుబ్బారావు, వాంగ్ ఛాంగ్ కై మరో ఇరవై మంది 2009 జూలై 4న సాయంత్రం 5:30-6:30 గంటల మధ్య ప్రవేశించినట్టుగా రాసి ఉంది,అయితే అది ఆ బుక్కులో చేర్చినట్లుగా అనిపిస్తోంది. ఇంకా విచారణాధికారి పేర్కొన్న వివరాల ప్రకారం సదురు శ్రీనివాస్ గుండ్లూరి ఫిర్యాదు ఏమైనా దాఖలుచేశాడేమోనని 2009 ఆగస్టు 4న సి.సి.యస్. రికార్డ్స్ ఇంకా ఆసిఫ్ నగర్ పోలీసు స్టేషన్ రికార్డ్స్ పరిశీలించడం జరిగిందని, అయితే శ్రీనివాస్ గుండ్లూరి ఎలాంటి ఫిర్యాదు దాఖలు చేయలేదని ఇన్ స్పెక్టర్ చెప్పడంతో నోటిమాటగా అటుంచి ఆ మేరకు సదరు ఇన్ స్పెక్టర్ వాంగ్మూలం 2009 జూలై 4 న నమోదు చేశాడని, పోలీసు స్టేషన్ రికార్డ్స్ ప్రకారం 2009 సెప్టెంబర్ 10న శ్రీనివాస్ గుండ్లూరి ఎమ్/ఎస్ యస్.యస్.వి.జి మరియు శ్రీనివాస్ గుండ్లూరి పైన శ్రీ చరణ్ అట్లూరి ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి ఇందులో భాగంగా క్రైమ్ నెంబర్.352/2007 రిజిష్టర్ అయింది.వ్యాజ్యం ఆర్. వెంకటేశ్వరావు, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారా దాఖలు చేయబడింది; శ్రీ చరణ్ అట్లూరికి వ్యతిరేకంగా దాఖలైన సదరు కేసు పైన పేర్కొనబడిన క్రైమ్ కి కౌంటర్ కేసుగా పేర్కొనబడి అది క్రైమ్ నెంబర్.381/2007గా రిజిష్టర్ కాబడింది. అది 'సాక్ష్యం

లేకపోవడం'గా నిర్ధారించబడింది. దర్యాప్తు అధికారి ఇంకా తెలియజేశాడంటే తనపైన (శ్రీనివాస్ గుండ్లూరి పైన) ఏ ఫిర్యాదైనా నమోదయితే ఫిర్యాది చర్యకు ప్రతిగా స్వీయ తప్పుల్ని అదే ఫిర్యాది పైన వేయడమే శ్రీనివాస్ గుండ్లూరి నైజమని పేర్కొన్నాడు. ఎమ్/ఎస్ యస్.యస్.వి.జి కార్యాలయం చుట్టు పక్కల పని చేస్తున్న ఇతరుల సాక్ష్యాలను కూడా అతను నమోదు చేశాడని, ఎవరూ ఆ కాంప్లెక్స్ లో అలాంటి సంఘటన జరిగినట్టు గాని లేక ఆ రోజు కాంప్లెక్స్ లో ఎవరైనా గందరగోళం సృష్టించినట్లుగా గాని తాము గమనించలేదని చెప్పారుఇంకా తను 2009 జూలై 4న ఆపాదిత సమయంలో సాయంత్రం 5-7 గంటల మధ్య ఫిర్యాదికి చెందిన ఫోన్ కాల్ డేటా ఆధారంగా సెల్ టవర్ లను గుర్తించి పరిశీలించాడని, ఆ రోజు శ్రీనివాస్ గుండ్లూరి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ దగ్గరున్న టవర్ అధీనంలో 17:03:27 గంటల సమయంలోను, ఆ తర్వాత జూబ్లీ హిల్స్ రోడు నంబరు. 10లోని టవర్ అధీనంలో 17:11:21 నుండి 17:16:58 గంటల మధ్య ఉన్నట్టు ఆ తర్వాత 17:45:07 గంటల సమయంలో నాగార్జున సర్కిల్ దగ్గరున్న టవర్ అధీనంలో ఉన్నట్టు, 17:56:13 గంటల సమయంలో మాసబ్ ట్యాంక్ దగ్గర, 18:14:29 గంటల సమయంలో మెహిదీపట్నం ఆర్టీసీ బస్ టర్మినల్ ఏరియా,

ఇంకా 18:51:10 నుండి 19:20:42 గంటల మధ్య గుడిమల్కాపూర్ టిన్ని యాంగిల్స్, ఇంకా 19:25:18 గంటల సమయంలో మెహదీపట్నం ఆర్.టి.సి. బస్ టర్మినల్ ఏరియా మరియు 20:01:12 గంటల సమయంలో మాసాబ్ ట్యాంక్.ఇదిలా ఉంటే, ఫిర్యాదులో ఫిర్యాది చెప్పిందేమిటంటే మెహదీపట్నం శ్రీనివాస్ గుండ్లూరి కాంప్లెక్స్ లోని జరిగిన ఘటనకు సంబంధించిన ఆరోపిత అక్రమ ప్రవేశం ఇంకా సాయంత్రం సుమారు 5.30-6.30 మధ్య సమయంలో జరిగినట్టుగా నిందారోపణ. కానీ టవర్ లొకేషనుకి సంబంధించిన వివరాలు తన మొబైల్ ఫోన్ లోని కాల్ డేటాలో స్పష్టంగా నిరూపిస్తున్న దేమిటంటే అతను ఆ నిర్ణీత సమయంలో తన కార్యాలయంలోనే లేడని, ఇక సుబ్బారావు, కిషోర్ ల విషయానికొస్తే, వాళ్లు సాయంత్రం 4-00 నుండి 5:30 గంటల మధ్య జ్యుబ్లీ హిల్స్ టవర్ దగ్గరున్నారు. శ్రీనివాస్ గుండ్లూరి బంజారా హిల్స్ ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ నుంచి బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించాడని, చెక్ నంబరు. 859055కి ముందున్న ఖాతా వివరాలు తరువాతి ఖాతా వివరాలు నిందితులకు ఇచ్చినట్టుగా తెలుస్తున్నాయి. ఇంకా ఖాతాల వివరాల ప్రకారం లక్షరూపాయలకు సెల్ఫ్ చెక్ నంబరు. 859050, 2009 మార్చ్ 3న తన సొంత ఖాతాకి 2009 మార్చి

31న బదిలీ చేసినట్టుగాను, చెక్ నంబరు.859051 మరియు నగదు స్వయంగా 2009 ఏప్రిల్ 8న డ్రా చేసుకున్నట్టు గాను, చెక్ నంబరు 859053 మరియు సవాలు చేయబడ్డ చెక్కు ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ పేర జమ అయ్యేట్టు గాను, చెక్ నంబరు. 859055, 2009 జూన్ 25న మరియు సదరు ఉపయోగించిన, ఉపయోగించని చెక్కులున్న ఫోవియోస్ తో పాటుగా ఉన్న చెక్ బుక్కు సమర్పించాల్సిందిగా తను 2009 ఆగష్టు 5న శ్రీనివాస్ గుండ్లూరికి నోటీసు జారీ చేయడం జరిగింది.అందుకు శ్రీనివాస్ గుండ్లూరి స్పందించకపోవడంతో మరిన్ని వివరాలు సేకరించేందుకు తను మరో నోటీసు 2009 ఆగష్టు 11న జారీ చేశాడని కానీ కవరు 'అన్ క్లైమ్డ్' ఎండార్స్ మెంట్ తో తిరిగి వచ్చేసిందని మరియు నిందితుల వాంగ్మూలాలు కూడా నమోదు చేశాడు.సమాచారం ఆధారంగా పరిశీలనలో వెల్లడైన అంశాలివి: ఎమ్/ఎస్ యస్.యస్.విజికి చెందిన శ్రీనివాస్గుండ్లూరి, ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ నుండి 2009 జూన్ 16న కాంట్రాక్ట్ రుసుం రూ.42,92,19,800/- గా నిర్ధారించబడిన వర్క్ ఆర్డర్ ప్రధానమైన పవర్ హౌస్ నిర్మాణం కోసం'సైట్ క్లియరింగ్ అండ్ గ్రేడింగ్' ప్రాజెక్ట్ తీసుకుని ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ నుండి ముందస్తు చెల్లింపుగా రూ.20,97,46,840/కి- చెక్కు తేది.

25-06-2009న స్వీకరించాడు ఇంకా రూ.20,12,54,785/- సెక్యూరిటీ విషయంలో సవాలు చేయబడిన ఐడిబిఐ బ్రాంచ్ పుచ్చుకునే విధంగా పైన పేర్కొన్నట్లుగా చెక్కు బదిలీ చేసుకున్నాడు, మరియు అతను వర్క్ ఆర్డర్ లో పేర్కొన్నట్లుగా నిర్మాణం పనులు మొదలు పెట్టలేదు సరికదా అంత అధిక మొత్తంలో నగదును తన వ్యాపారవసరాలకు మళ్లించారు.మరియు వర్క్ ఆర్డర్ రద్దు చేసి ముందస్తు చెల్లింపుగా ఇచ్చిన నగదును తిరిగి ఇచ్చియాల్సిందిగా కోరుతూ ఎమ్/ఎస్ యస్ఈపిసిఓకి లేఖ రాశాడు. 2009 జూలై 2న ఎమ్/ఎస్ యస్ ఈ పిసిఓ ఛత్తీస్ గడ్ లోని కోర్బా పోలీసు స్టేషనులో ఎమ్/ఎస్ యస్.యస్.వి.జి.కి చెందిన శ్రీనివాస్ గుండ్లూరి మరియు ఇతర డైరెక్టర్ల పోలీసు రిపోర్టు సమర్పించింది. క్రైమ్ నవంబర్. 273/2009 గా నమోదయిన ఆ రిపోర్టు భారత శిక్ష స్మృతిలోని శిక్షలు పడే సెక్షన్స్ 406, 420 మరియు 120 (బి) నేరాలుగా విచారణ నిమిత్తం పెండింగులో ఉంది. అతను ఉనికిలోకి తీసుకు వచ్చిన ప్రైవేట్ కంప్లైంట్ లోని కథనం ఏమిటంటే 2009 జూలై 4న తన కార్యాలయంలో బలవంతంగా పొందిన సదరు చెక్కు మరియు అతను అదే రోజు అనగా 2009 జూలై 4న నగదును ఎవరూ విత్ డ్రా చేయకుండా చూడాలని ఐడిబిఐకి లేఖ రాశాడు.

ఎమ్/ఎస్ యస్ఈపిసిఓ 2009 జూలై13న ఆ చెక్కు బ్యాంకులో జమ, చేయగా, అది సాధ్యపడక చెల్లింపు నిలుపుదల చేయబడిందని చెక్కు రిటర్న్ అయింది. దాంతో కేసు 'సాక్ష్యం లేకపోవడంగా' నిర్ధారించబడింది.

7. శ్రీనివాస్ గుండ్లూరి తదనంతరం 2009 డిసెంబర్ 14న లెర్న్డ్ పన్నెండో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, నాంపల్లి, హైదరాబాద్ కోర్టులో ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశాడు.అది క్రిమినల్ ఎమ్.పి.నంబర్.390/2010గా నమోదయింది. అందులో స్టేషన్ హౌస్ ఆఫీసర్, సి.సి.యస్., డి.డి., హైదరాబాద్ కూడా 5వ ప్రతివాది గాను, సదరు నిందితుల్ని ప్రతివాదులు 1,2,3, మరియు 4 గా చూపబడ్డారు. సదరు రిపోర్టు దురుద్దేశంతో కూడిన దోషపూరిత దర్యాప్తు పరిణామం ప్రొటెస్ట్ పిటిషన్లో అతను చెప్పినదేమిటంటే నిందితుడు చేసిన పనులకు పక్కా రుజువులున్నాయి. సదరు రిపోర్టు దురుద్దేశంతో కూడిన దోషపూరిత దర్యాప్తు పరిణామం ప్రొటెస్ట్ పిటిషన్లో అతను చెప్పినదేమిటంటే నిందితుడు చేసిన పనులకు పక్కా రుజువులున్నాయి. దర్యాప్తు అధికారి ఫిర్యాది వాంగ్మూలాన్ని నమోదు చేసే సమయంలో మోసపూరితమైన కుట్రతో వాస్తవాలను పరిగణనలోకి తీసుకోలేదు.అతను 2009 జూలై 4న పోలీసు స్టేషన్

లో ఫిర్యాదు దాఖలు చేశాడు. దాని నఖలును అతను జత పరిచాడు.అదే రోజు అతను నగదును ఎవరూ విత్ డ్రా చేయకుండా చూడాలని బ్యాంక్ కు లేఖ రాశాడు. దాన్ని కూడా జత పరిచాడు మరియు నిందితుడు స్వీకరించి తన వద్ద ఉంచుకున్న చెక్కు చెల్లింపు కోసం ఆ తర్వాత బ్యాంకులో జమ చేసినట్లుగా కూడా పరిశీలనలో వెల్లడైన అంశమే, దీని గురించి కూడా తుది నివేదికలో పేర్కొనడం జరిగింది. అతని కథనం ప్రకారం– 30.07.2009,న ప్రైవేట్ కంప్లయింట్ క్రైమ్ నంబర్.203/2009గా రిజిష్టరయింది.ఈ కేసు పరిశీలనలో ఉంది.పోలీసులు తనను పిలిపించారు. నిందితులు 2,3,4 సమక్షంలో, విచారణ చేయడానికి బదులుగా నిందితులతో కుమ్మకై తనను భయ భ్రాంతులకు గురిచేసి ఒక్కొక్కటి రూ.100/- విలువైన రెండు నాన్-జ్యూడిషయల్ స్టాంప్ ల పైన అసభ్య పద జాలంతో దూషిస్తూ బలవంతాన తన చేత సంతకాలు చేయించారు.అతను ఈ విషయాన్ని వివరిస్తూ 2009 జూలై 30న గౌరవనీయ ముఖ్య మంత్రికి ఫిర్యాదు దాఖలు చేశాడు, దాని ప్రతిని కూడా జతపరచడమే కాకుండా ఆ ప్రతిని పోలీసులకి 2009 ఆగస్టు 6న పంపించాడు.అతని అభ్యర్ధన మేరకు గౌరవనీయ ముఖ్యమంత్రి 2009 ఆగస్టు 7న కేసు దర్యాప్తు అధికారిని మార్చాల్సిందిగా ఉత్తర్వులు జారీ

చేశారు, కానీ దర్యాప్తు అధికారి గాని అతని పైఖరి గాని మారకపోవడం గమనార్హం. దీని వల్ల దర్యాప్తు అధికారి నిందితులలో కుమ్మక్కైనట్టుగా చూపిస్తుంది.దర్యాప్తు అధికారి సరైన విచారణ చెపట్టకుండానే, ఫిర్యాదుదారుని ఇంకా ఇతర సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయకుండానే విచారణ పూర్తి చేసి'సాక్ష్యం లేకపోవడం' మూలాన అంటూ తప్పుడు నివేదికను దాఖలు చేయడం జరిగింది. నిందితులు చాలా ప్రమాదకరమయిన వ్యక్తులని మరియు ఏ1, ఏ2 ఇరవైమంది వ్యక్తుల మరణానికి కారణమవ్వడమే కాకుండా చాలా మందికి గాయాలవ్వడానికి కూడా కారకులని తెలిసినప్పటికి, మరియు దీనికి సంబంధించి పేపర్ క్లిప్పింగ్ లు కూడా ఉన్నాయని అందువల్ల మోసపూరిత విచారణతో కూడిన తప్పుడు నివేదిక రద్దు చేయడానికి అర్హమైనది మరియు ఈ విషయం పరిగణలోకి తీసుకోదగినది. అతను లెక్కకు మించి 14 పత్రాలు సమర్పించాడు. తనతో పాటుగా అతను జి.భాస్కర్ మరియు సి.హెచ్. అనిల్ కుమార్ ని 2009 జులై 4న సంబంధిత సంఘటనకు ప్రత్యక్ష సాక్షులుగా పేర్కొన్నాడు.

8. తన నివేదికలో, ఆసిఫ్ నగర్ పోలీసు స్టేషనులో ఇచ్చినట్లుగా పేర్కొన్న సదరు కాపీలో గాని లేక 2009 జులై 7 నాటి పోలీసులకు క్రైమ్ నెంబరు. 203/2009గా రిజిస్టర్ చేయాల్సిందిగా పేర్కొన్న పైన ఉదహరించిన ప్రైవేట్ కంప్లయింటులో గాని అతను ప్రొటెస్ట్ పిటిషనులోని ప్రత్యక్ష సాక్షులుగా ఇరువురు సాక్ష్యులను ప్రత్యక్ష సాక్షులుగా వెల్లడించలేదన్నడంలో ఏ మాత్రం సందేహం లేదు;సదరు ప్రైవేట్ కంప్లయింట్ పేరా (viii) లో అతను వివరించినదేమిటంటే కొందరు వ్యక్తులు ఘటనాస్థలంలోని సంఘటనని గమనించినప్పటికీ కాపాడడానికి ఎవరూ ముందుకు వచ్చే ప్రయత్నం చేయకపోవడమన్నది వాస్తవంగా కీలకమైన అంశంగా పేర్కొనవచ్చు. లెర్న్డ మేజిస్ట్రేట్ శ్రీనివాస్ గుండ్లూరి మరియు ఇరువురి వాంగ్మూలాలను 2010 జనవరి 12న నమోదు చేశారు.ఆ ఇరువురి వాంగ్మూలాలు అనగా భాస్కర్ మరియు అనిల్ కుమార్ వెల్లడించిందేమంటే మేనేజర్ భాస్కర్ మరియు సెక్యూరిటీ గార్డ్ అనిల్ కుమార్ 2009 జులై 4న డ్యూటీలో ఉన్నారని, సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో నిందితులు మాత్రమే కాకుండా మరో పదిమంది లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులతో కలసి వచ్చి 'శ్రీనివాస్ గుండ్లూరి కార్యాలయంలో

ఉన్నాడా' అంటూ వాకబు చేశారు.ఆ తర్వాత శ్రీనివాస్ గుండ్లూరి మరియు భాస్కర్ ల ప్రకారం ఏ3 మరియు ఏ4 శ్రీనివాస్ గుండ్లూరిని ఒడిసి పట్టుకోగా ఏ2 అతని గొంతుకపైన కత్తి పెట్టి చంపుతానని భయపెట్టి నంబరు. 859055 గల చెక్కు పైన 25-06-2009 తేదీని రాయించి, ఐడిబిఐ బ్యాంక్, బంజారా హిల్స్ ద్వారా జమ అయ్యే విధంగా అతని సంతకము తీసుకున్నాడు.ఈ విషయాన్ని బయట పెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ అతన్ని అక్కడున్న ఇతర ఉద్యోగులను హెచ్చరించారని, వాళ్లు మరణాయుధాలు కూడా ధరించారని, మరియు జరిగిన విషయాలను వివరిస్తూ శ్రీనివాస్ గుండ్లూరి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు దాఖలు చేసిన ఫలితం లేకపోయిందని దాంతో తమ ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

9. సెక్యూరిటీ గార్డు మరియు మేనేజరు తమ తమ డ్యూటీల్లో ఉండడం అనగా సదరు భాస్కర్ మరియు సి.హెచ్. అనిల్ కుమార్ లు ఘటనా సమయంలో అక్కడ ఉండడమన్నది నమ్మదగిన విషయమే అయినప్పటికీ ఆ సంగతి మరియు ఘటనకు సంబంధించి వాళ్ల సమక్షంలో ఏదైనా జరిగిందా అన్న విషయం మేజిస్ట్రేట్ పోలీసులకు పంపిన ప్రైవేట్ కంప్లైంట్ తేది. 07-07-2009తో

ఉదహరించబడలేదు.అంతే కాదు, అతని సెల్ ఫోన్ అతని దగ్గర లేదని సెల్ ఫోనులో గడిపినఅప్పటి ఆ క్షణాలు తనవి కావని చెప్పకపోవటాన్ని లేర్నెడ్ మెజిస్ట్రేట్ తన ఆర్డర్ లో చర్చించలేదు.

10. ఇక్కడ పరిశీలించాల్సిన మరో అతి ముఖ్యమైన సందర్భం ఏమిటంటే క్రైమ్ నంబరు. 25/2010ని మినహాయిస్తే పి.సుబ్బారావు– ఏ3 2010 ఫిబ్రవరి3న ఇందులో ఫిర్యాదిగా శ్రీనివాస్ గుండ్లూరి, భారతీ దేవి గుండ్లూరి మరియు ఎం/ఎస్ యస్.యస్.వి.జిలకు వ్యతిరేకంగా దాఖలు చేసిన రిపోర్టు సెక్షన్స్ 406 మరియు 420 అందులో భాగమైన 34 ఐపిసి కింద సిసి.యస్, హైదరాబాద్ సదరు నేరాలకు గాను రిజిష్టర్ చేశారు. ఎం/ఎస్ యస్.ఈ.పి.సి.ఓ ఏ2 ప్రాతినిధ్యంలో దాఖలు చేసిన ఫిర్యాదులో శ్రీనివాస్ గుండ్లూరి,ఎం/ఎస్ యస్.యస్.వి.జి. మేనేజింగ్ డైరక్టర్ గాను, మరియు భారతీ దేవి గుండ్లూరి, డైరెక్టర్ మరియు ఎం/ఎస్ యస్.యస్.వి.జి ప్రమోటర్ గాను ఇతర డైరెక్టర్స్ కాక వ్యతిరేకులుగా నమోదు చేయబడ్డారు.ప్రైవేట్ కంప్లైంట్ పోలీసులకు పంపిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయవాల్సిందిగా జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, కోర్బా, ఛత్తీస్ ఘడ్ ఆదేశిస్తూ రాసిన విషయం ఏమని చెబుతోందంటే, 2009 జులై 4 నాటి ప్రొసీడింగ్స్ లోని

ఉత్తర్వులు అపెలెంట్ వాంగ్ చాంగ్ కై– ఇందులో ఏ2 అధికారి అయిన బి.కె.శుక్లాతో కలిసి నిందితుల పైన చర్యలు తీసుకోవాల్సిందిగా అభ్యర్థించాడు,నేరారోపణ పూరిత సెక్షన్లకు గాను మరియు దర్యాప్తు నిమిత్తం పోలీసులకు పంపడమైనది, వాదనలు విని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది, ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి దర్యాప్తు చేయడంతో పాటు, క్రిమినల్ నేరం కావడం మూలాన.

11. క్యాష్ పిటిషనులలో నిందితులు విశదపరచిన వాటిలో ఒక ప్రాధమిక అంశం, 2009 జులై 4న శ్రీనివాస్ గుండ్లూరి కాంప్లెక్స్ లోని శ్రీనివాస్ గుండ్లూరి కార్యలయంలో పోలీసులు తుది నివేదికలో వెల్లడించినట్లుగా ఎటువంటి సంఘటన జరగలేదు. ఎందుకంటే ఆ నిర్ణీత సమయంలో అతను కార్యలయంలోనే లేడని, పోలీసుల తుదిని వేదికలో వెల్లడించిన మొబైల్ టవర్ మూవ్ మెంట్స్ ప్రకారం, మేజిస్ట్రేట్ ఎండార్స్మెంట్ ప్రకారం ఆ రోజు ఏ2 కోర్బా కోర్టులో ఉన్నాడని, ఈ విషయం కూడా అక్రమ ప్రవేశంతో నేరాపరమైన బెదిరింపులు వగైరాలకు పాల్పడి చెక్కును బలవంతంగా పొందినట్టు చెప్పబడినది.అదే కథనాన్ని అ సత్యీకరిస్తుంది ఎందుకంటే పోలీసులు తమ దర్యాప్తులోను మరియు ప్రొటెస్ట్ పిటిషనులోను నిశ్చయించినట్టుగా, సెక్యూరిటీ గార్డు మరియు మేనేజర్ చూశారన్నట్టుగాను,

సంఘటన జరిగినట్టుగాను భావించి వాళ్ళని చేర్చడం, లెర్నెడ్ మేజిస్ట్రేట్ వాటిని విచారణకు స్వీకరించకుండా ఉపేక్షించడమన్నది నిలవదు.

12. ఈ నేపథ్యంలో ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఉదహరించడం అవసరం. లేర్నెడ్ మేజిస్ట్రేట్ క్యాలెండర్ కేసు నవంబర్.22/2010 కేటాయింపు విషయంతో సహా ఈ దశల మీద దృష్టి పెట్టలేదు.ఈ సందర్భంలో ఇది కూడా వివరించడం చాలా అవసరం, ఎం/ఎస్ యస్.యస్.వి.జి., శ్రీనివాస్ గుండ్లూరి, మేనేజింగ్ డైరెక్టర్ మరియు డైరెక్టర్స్, ప్రమోటర్స్ ఒకరైన భారతీ దేవి గుండ్లూరికి వ్యతిరేకంగా ఎం/ఎస్ యస్ఈపిసిఓ దాఖలు చేసిన సివిల్ దావా నెంబర్.72/2010, ముందస్తు చెల్లింపుగా చేసిన నగదు వడ్డీతో సహా రూ.23,33,30,430/- కు మూడో అదనపు చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాదులో 2015 జూన్ 15న డిక్రీ అయింది.సదరు చెక్కు మొత్తం వెరసి రూ.20,97,46,840/- 7% సాలు వడ్డీతో దావా తేదీ లగాయతు డిక్రీ అయిన తేది వరకు, దరిమిలా నగదు పొందే వరకు 6% సాలు వడ్డీతో, ఇక్కడ సి.రవికుమార్ ఎం/ఎస్ యస్.యస్.వి.జి. తరపున, డి.డబ్ల్యు.1 మరియు ఇందులో ఏ3 గాను- పి.సుబ్బారావు పి.డబ్ల్యు.1 గాను విచారించబడ్డారు.

13. నిందితులు కూడా శ్రీనివాస్ గుండ్లూరికి ఇచ్చిన లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ పైన ఆధారపడ్డారు. తేది.30-07-2009 లెటర్ ఎం/ఎస్. యస్ఈపిసిఓని సంభోదిస్తూ రాసినది. అందుకు సాక్షులు నరేష్ బండి మరియు జి. కొండల్ రావు ఆ లెటర్ మందస్తు చెల్లింపు జరిపిన చెక్కు రూ.20,97,46,840/- ల గురించి, మరియు తేది.25-06-2009 నాటి వర్క్ ఆర్డర్ ప్రకారం రాసినది. అందులో వివరించినదేమంటే తిరిగి చెల్లింపు రూ.6,00,000/- (ఆరు కోట్ల రూపాయలు మాత్రమే) చొప్పున రెండు వాయిదాలలో 2009 ఆగష్టు 3 నాటి కల్లా మరియు మిగతాది, దరిదాపుగా, పదిహేను కోట్లు 2009 ఆగష్టు 16లోగా జమ చేయవాల్సిందిగా కొరడమైంది.నిజానికి సదరు శ్రీనివాస్ గుండ్లూరి, పైన పేర్కొనబడిన ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేయడమే కాకుండా, మరో కంప్లైంట్, కొత్తది మరియు స్వతంత్రమైనదన్నట్టుగా, 2009 డిసెంబర్ 14న దాఖలు చేశాడు. అది 2010 ఫిబ్రవరి 18న కోర్టు స్వీకరించినది. అది సి.సి.నంబరు. 22/2010లో భాగమైంది.ఇంతే కాకుండా అది, ప్రొటెస్ట్ పిటిషనులోని డాకెట్ ఆర్డర్ తేదీ.28.01.2010 చెబుతున్నదేమిటంటే సాక్షుల వాంగ్మూలాలతో సహ సంబంధిత పత్రాలు పరిశీలించినపుడు నిందితులకు రిజిస్టర్డ్ పోస్టులో సమన్లు

జారీ చేసేలాను మరియు 2010 ఫిబ్రవరి 18లోగా వచ్చిలా (క్రిమినల్ పిటిషన్ లోని సి.ఆర్.ఎంపి.నెంబర్.390/2010) ప్రాధమికముగా విశదమవుతుంది.

14. పైన చెప్పినట్లుగా, కోర్బా పోలీసు స్టేషన్లో వారంట్ ననుసరించి శ్రీనివాస్ గుండ్లూరికి వ్యతిరేకంగా రిజిష్టరయిన క్రైమ్ లో శ్రీనివాస్ గుండ్లూరి కోర్టు నుంచి పొందిన రవాణా బెయిల్ ఆర్డర్ కూడా ఉంది, కోర్బా కోర్టులో పిలిచినపుడు హాజరయ్యేందుకు అంగీకారం తెలుపుతూ, పైడ్ ఆర్డర్ తేది.22-04-2010, క్రిమినల్ ఎమ్.పి నెంబరు.690/2010, క్రైమ్ నంబరు.272/2009, పి.డి. బాల్కో,కోర్బా జిల్లా, ఛత్తీస్ ఘుడ్ రవాణా బెయిల్ ఆర్డర్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ద్వారా అది జారీ చేయబడింది.అది వివరించిన ప్రకారం అతను ఎలాంటి అనుమతి, తీసుకోకుండా ఎలాంటి వినతి చేయకుండా బెయిల్ దాటవేస్తుండడంతో బెయిల్ కోసం తరువాత అభ్యర్థించాడు. నేరారోపిత ప్రొసీడింగ్స్ ని కూడా క్వాష్ చేయాల్సిందిగా అభ్యర్థించాడతాను. తీర్పు అతనికి అనుకూలంగా రాకపోవడంతో దీన్ని సవాలు చేస్తూ అతను సుప్రీం ను ఆశ్రాయించాడు. అక్కడ కూడా అతనికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. అతన్ని కొంత డబ్బు డిపాజిట్ చేయాల్సిందిగా ఆదేశిస్తూ అతను దాఖలు చేసిన అప్పీల్ నంబరు.1377/2010, జులై 30, 2010

న కొట్టేసింది. అతను తొలి విడతగా 5 కోట్లు డిపాజిట్ చేసినప్పటికీ, ఆ తర్వాత 2 కోట్ల కన్నా ఎక్కువే డిపాజిట్ చేయగలనని, ఆ తర్వాత క్రమంగా మరో 3 కోట్లు 2010 ఏప్రిల్ 27 మరియు 2010 మే 13 నాటి కల్లా డిపాజిట్ చేయగలనని అతను హామీ ఇవ్వడంతో, దాని పర్యవసానంగా పైన పేర్కొన్నట్టుగా సుప్రీం కోర్టులో అప్పీలు కొట్టివేయడమైనది. అసలు ఈ విధంగా చెబితే సరిపోతుంది – కాగ్న జెన్స్ ఆర్డర్ ప్రొటెస్ట్ పిటిషన్ లో గాని లేక కొత్తదిఅన్నట్లుగా ప్రైవేట్ కంప్లైంట్, వరస క్రమంలో,పిటిషనర్లకు వ్యతిరేకంగా లర్న్డ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులు ఏ మాత్రం సమర్ధనీయం కావు.ఎందుకంటే సదరు ఉత్తర్వులు మరియు వాటి కొనసాగింపు కేసు పూర్వాపరాల నేపధ్యంలో కోర్టు ప్రక్రియను దుర్వినియోగపరచడమే తప్ప మరేం కాదు మరియు రద్దు చేయదగినవి. శాసనాల ప్రకారం న్యాయం చేకూర్చడానికి ఉపయుక్తమైన, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాల్సింది ఉంది.ప్రత్యేకంగా లెర్నెడ్ మేజిస్ట్రేట్ పోలీసు తుది రిపోర్టు పైన దృష్టి పెట్టకుండా, పరిశీలించకుండా దాని మీద ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయకపోవడాన్ని మరియు దాన్ని స్వీకరించాల్సిందిగా దృఢంగా చెప్పినప్పటికి విభేదించడానికి తగిన కారణాలను పేర్కొన్నకుండా ఉండడం, అదీ

గాక కొత్త వాస్తవాల ఆధారంగా దాఖలు పర్చిన మరో ప్రైవేట్ కంప్లైంట్ విచారణకు అర్హత లేదని నిర్ధారించడం కోర్టు తీవ్ర తప్పిదానికి పాల్పడినట్లయింది.

15. పైన ఉదహరించిన కారణాల వల్ల ఈ నాలుగుక్రిమినల్ పిటిషన్లు అనుమతించడమైనది. పన్నెండో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ హైదరాబాద్ సి.సి.నవంబర్.22/2010లోని ప్రొసీడింగ్స్, ప్రొటెస్ట్ పిటిషన్ క్రిమినల్ ఎమ్ పి నంబరు.390/2010, క్రైమ్ నంబరు.203/2009లోని కాగ్నిజెన్స్ ఆర్డర్ తేది. 28-01-2010 కొట్టివేయడమైనది. నిందితుల బెయిల్ బాండ్లు, ఏమైనా ఉంటే వాటిని రద్దు పరచడమైనది.

16. ఈ అన్నికేసులలో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే అవి పర్యవసానంగా మూసివేయబడతాయి.

**డాక్టర్ బి. శివ శంకరరావు, న్యాయమూర్తి**

**తేదీ.10-10-2017**